మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
బుధవారం , ఆగస్టు 12, 2026
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY
https://epaper.prajavaani.net
ప్రజావాణి ఎప్పటి వార్తలు అప్పుడే... 5 PM

## వందల కోట్ల విలువైన భూములు ఎలా దక్కించుకోవాలో 'నేర్పించండి'



**హైదరాబాద్, ఆగస్టు 12:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులు భూకుంభకోణాలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపణలు గుప్పించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ. 'ఇన్నోవేటర్ ఆఫ్ ది సెంచరీ'గా అను ముల కొండల్ రెడ్డిని ప్రకటించాలని ఎద్దేవా చేశారు. నిజమైన స్టార్టప్‌లు ఎదగాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి దక్కాలని తాము కష్టపడి 'ఏ-హబ్'ను నిర్మిస్తే.. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం తన కుటుంబ ప్రయోజనాల కోసం 'అనుముల హబ్స్' ఏర్పాటు చేయడంలో బిజీగా ఉన్నారని విమర్శించారు. ఇది ఫ్యామిలీ-రన్.. ఫ్యామిలీ-డ్రైవ్.. జీరో ఇన్నోవేషన్.. జీరో ఎంప్లాయిస్ స్కామ్ అంటూ ఆరోపించారు. అనుముల సోదరుల్లో ఒకరైతే చాలు.. ఎటువంటి ప్రశ్నలు లేకుండా వందల కోట్ల విలువైన భూములు దక్కించుకోవచ్చంటూ సెటైర్ విసిరారు.అనే డిఫెన్స్ కంపెనీ పెట్టి, రాత్రికి రాత్రే కనీసం రూ.200 కోట్ల లాభం ఆర్జించినందుకు 'ఇన్నోవేటర్ ఆఫ్ ది సెంచరీ'గా అనుముల కొండల్ రెడ్డిని ప్రకటించాల్సిందే. శ్రీధర్ బాబు, రేవంత్ రెడ్డి.. తెలంగాణలోని లక్షలాది మంది నిరుద్యోగ యువతకు కూడా ఈ అద్భుతమైన 'బిజినెస్ మోడల్' ఏంటో నేర్పించండి. వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని ఇంత చౌకగా ఎలా పొందాలో శిక్షణ ఇవ్వండి. ఈ మ్యాజిక్ ట్రిక్ కేవలం అనుముల కుటుంబానికే ఎందుకు పరిమితం కావాలి? తెలంగాణ యువత మొత్తానికి ఈ 'అనుముల హబ్' అవకాశాన్ని కల్పించండి' అంటూ ఎక్స్‌లో కేటీఆర్ సెటైరికల్ కామెంట్స్ చేశారు.



## 'జమిలి ఎన్నికలపై కోవింద్ గొప్ప సూచనలు చేశారు'

- మాజీ రాష్ట్రపతి బయోగ్రఫీని ఆవిష్కరించిన మోదీ
- రామ్‌నాథ్ కోవింద్ ఆత్మకథను ఆవిష్కరించిన ప్రధాని మోదీ
- యువత రీల్స్, సోషల్ మీడియా కంటెంట్‌కే పరిమితం కావొద్దన్న మోదీ
- నచ్చిన వారి జీవిత చరిత్రలను చదవాలని సూచన

**న్యూఢిల్లీ :** భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ బయోగ్రఫీని ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. 'ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్: మై లైఫ్, మై స్ట్రగుల్స్' పుస్తకాన్ని బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కోవింద్‌తో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని మోదీ గుర్తు చేసుకున్నారు. రాష్ట్రపతిగా కోవింద్ అందించిన మార్గదర్శకత్వం, తనపై చూపిన ఆప్యాయత, ఆత్మీయత తనకు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. ఒకే దేశం-ఒకే ఎన్నిక దిశలో రామ్‌నాథ్ గొప్ప కృషి చేశారని, ఆయన చేసిన సూచనలు దేశాన్ని కొత్త దిశలో నడిపించనున్నాయని తెలిపారు.'నాకు కోవింద్ చాలా కాలంగా తెలుసు. ఆయన సామర్థ్యాలను నేను సుదీర్ఘకాలంగా తెలుసుకునే అవకాశం లభించింది. ఈ ఆత్మకథ భారత ప్రజాస్వామ్యం, సమాజానికి చిరస్మరణీయ వారసత్వంగా నిలుస్తుంది. రాష్ట్రపతి పదవిలో ఉన్న సమయంలో కోవింద్ ఇచ్చిన సూచనలు, చూపిన ప్రత్యేకమైన ఆప్యాయత నాకు ఎంతో విలువైన ఆస్తిగా నిలిచాయి. ఆయన జీవిత అనుభవాలు, ఎదుర్కొన్న సవాళ్ల నుంచి దేశ యువత ఎంతో నేర్చుకోవచ్చు. ఆయన ఆలోచనలు, అనుభవాలను కొత్త తరం తెలుసుకోవాలి. పుస్తకానికి ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్ అనే పేరు పెట్టడం ఎంతో సముచితం. కోవింద్ జీవితంలో ఎదురైన పోరాటాలు వ్యక్తిగతమైనవే కానీ. వాటి ఫలితంగా సాధించిన విజయం మాత్రం భారత గణతంత్రానికి, దేశ ప్రజాస్వామ్యానికే చెందుతుందన్న సందేశం ఈ శీర్షికలో ఉంది' అని ప్రధాని మోదీ అన్నారు.రాష్ట్రపతి పదవీకాలం పూర్తయిన తర్వాత కూడా రామ్‌నాథ్ కోవింద్ విశ్రాంతి తీసుకోలేదని మోదీ ప్రశంసించారు. 'వన్ నేషన్- వన్ ఎలక్షన్' వంటి కీలక ఆయన ఇప్పటికీ పనిచేస్తున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించే విధానంపై అవగాహన పెంచేందుకు కోవింద్ కృషి చేస్తున్నారని మోదీ అన్నారు.


## వేధింపులు... అక్రమాలకు అడ్డాగా మారిన సూర్యాపేట
# వైద్య ఆరోగ్యశాఖ...?

- ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన నోరు మెదపని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు....!
- నాటి ప్రభుత్వంలో కొనసాగిన అక్రమం నేటి ప్రభుత్వంలోను కొనసాగుతుందా...?
- ప్రభుత్వాలు ఏవైనా డోంట్ కేర్ అంటూ నకిలీ సర్టిఫికెట్ తో అందలం..
- సూర్యాపేట జిల్లా డి ఎం హెచ్ ఓ అక్రమాలపై వెల్లువెత్తుతున్న విమర్శలు...?
- జిల్లా కార్యాలయంలోని మహిళా ఉద్యోగుల పట్ల అనుచిత ప్రవర్తన సూటిపోటి మాటలు...?
- జిల్లా కలెక్టర్ స్వయంగా విచారణ చేస్తే వెలుగులోకి మరిన్ని చీకటి కోణాలు...?
- డిప్యూటీ సివిల్ సర్జన్ పదోన్నతి కోసం నకిలీ సర్టిఫికెట్...?
- సూర్యాపేట మహబూబాబాద్ ఖమ్మం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కొనసాగిన అక్రమ లీలలు...?
- మన ప్రజావాణి ప్రత్యేక కథనం..1




**మన ప్రజావాణి నెట్వర్కింగ్ విభాగం (హైదరాబాద్)**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విద్యా వైద్యం ఆరోగ్యం ప్రధానమైన శాఖలు ఇటువంటి శాఖలకు ప్రభుత్వ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకోని కోటాను కోట్ల రూపాయలు బడ్జెట్లో ప్రవేశపెట్టి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాలని పరితపిస్తూ ఉంటాయి. ఆ మేరకు రాష్ట్ర జిల్లా స్థాయి అధికారులు పనిచేయాల్సి ఉన్నప్పటికీ ఓ నకిలీ సర్టిఫికెట్ ను కేవలం 25 శాతం పొంది సుమారు 73 నెలల ప్రభుత్వ వేతనాన్ని ప్రభుత్వ సేవలను రాయితీలను పొందినట్లు బహిరంగంగా తెలిసినప్పటికీ అక్రమ మార్గంలో డిప్యూటీ సివిల్ సర్జన్ పదోన్నతి పై ఎటువంటి చర్యలు తీసుకోలేదని సమాచారం పైగా ఉమ్మడి నల్లగొండ జిల్లా తో పాటు మహబూబాబాద్ సూర్యాపేట ఖమ్మం జిల్లా కేంద్రాలలో సదరు సూర్యాపేట జిల్లా వైద్యాధికారి విధులు నిర్వహించినట్లు సమాచారం. మన ప్రజావాణి సేకరించిన సమాచారం మేరకు ప్రస్తుత సూర్యాపేట జిల్లా డిఎంహెచ్వో గా విధులు నిర్వహిస్తున్న అధికారి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా 2009 తర్వాత సదరన్ సర్టిఫికెట్ పొందాల్సి ఉండగా నిబంధనలను తుంగలోకి తన శాఖకు చెందిన అధికారులను ప్రసన్నం చేసుకోని అక్రమ పద్ధతిలో ఉన్న అంగవైకల్యం కంటే రికార్డులలో మార్పులు చేర్పులు చేసి దొడ్డదారిన ప్రమోషన్లు పొంది విధులు వెలగబెడుతున్నట్లు హక్కుల సంఘాల కార్యకర్తలు సామాజిక



372
18/4/18

DIST. MEDICAL BOARD FOR PHYSICALLY HANDICAPPED NALGONDA

KAREEM BROTHERS, NALGONDA

GOVERNMENT OF ANDHRA PRADESH
Handicapped Welfare Department

MEDICAL CERTIFICATE FOR ORTHOPAEDICALLY HANDICAPPED CANDIDATE
Issued G.O. Ms. No. 109 WDCW Dept. dated : 15-6-1992

Certified that I Dr. I. KAMESHWAR
Registration No. 37032 have this 18 day of APRIL 2013 examined the candidate whose particulars are given below :

1. Name of the Candidate : DR PENDEM VENKAT RAMANA
2. Father's Name : PENDEM PANDU
3. R/o. : THUNGATHURTHY
4. Mandal : THUNGATHURTHY
5. Dist. : NALGONDA
6. Sex : MALE
7. Approximate Age : 41 years
8. Identification Marks : 1. A B M on right index finger 2. A B M on tip of nose.


9. a) Name of Disability (Tick relevant from following list) Post Polio Paralysis Hempegia Quadraplegia Malunitie fracture nerve paralysis uppe extremity Lowe Extremity, Limp painful shortening deformity congenitall acqired above kneehip Hemipelvecte mysysmes cheoarts writ fingers below elbow above elbow shoulders fore quarter, unilateral bilateral.
b) Extent of Disability (Estimate in percentage) (MC Bride Scasiel)
On Anatomic Functional (Parents) Assesment Examiner's Assesment
Economical basis mention as percentage
c) Use of applicant (Tick relevant from following list) Calipercrutch above knee below knee prosthesiscance Unilateral bilateral above elbow below elbow Hemi pelvectomy shoulder disarticulation
d) Any operation done or indicated (Photograph attested)
e) To show the nature of Disability and any appliance is used

DR. I. KAMESHWAR
CIVIL SURGEON SPECIALIST (ORTHO)
Reg. No. 37032
Dist. Hospital, Nalgonda.
Signature of the Orthopaedic Surgeon

Dr. K. SURESH KUMAR

Signature of the Candidate

Scanned with CamScanner




DISTRICT / SUB - TREASURY OFFICE Suryapet
Venkata Ramana — DESIGNATION : Dy. Civil Surgeon
APRIL 20 — ID:- 1944930. — OFFICE A.O, DM&HO, Suryapet
LAST INCREMENT & AMOUNT : 49870-100770.

| EARNINGS | | AS ON | AS ON | AS ON AGI Dec-19 | AS ON 06 years |
|---|---|---|---|---|---|
| PAY | | 87,130 | | 89290 | 91450 |
| SPL PAY | DA | 26,481 | 30.392% | 29944 | 35461 |
| PP | HRA | 12,634 | 14.5% | 12947 | 13260 |
| FP (PP) | Tel.inc | 900 | | 900 | 900 |
| DA | PG allw | 1500 | | 1500 | [illegible] |
| HRA | PHA | 2000 | | [illegible] | [illegible] |
| CCA | ACA | 400 | | [illegible] | [illegible] |
| PHA | EHA | 4,000 | | [illegible] | [illegible] |
| OCA | | 1,35,045 | | [illegible] | [illegible] |

Scanned with CamScanner

అంతా నా ఇష్టం

వెన్ను దన్నుగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు విమర్శలు జోరుగా ఉన్నాయి. పైగా జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో పనిచేసే మహిళా ఉద్యోగుల పట్ల సిబ్బంది పట్ల అత్యంత అవమానకరంగా సూటుపోటు మాటలతో నిత్యం వేధిస్తున్నట్లు ఇటీవల సాక్షాత్తు జిల్లా కలెక్టర్కు కొందరు ఉద్యోగులు సిబ్బంది ఫిర్యాదు చేసిన నేపథ్యంలో స్పందించిన కలెక్టర్ షీల్డ్ కవర్లో ఫిర్యాదు చేయాలంటూ సూచించడంతో ఉద్యోగులు షీల్డ్ కవర్లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ప్రధానంగా వైద్య ఆరోగ్య శాఖలో ఓ అధికారిపై వేధింపులు ప్రభుత్వ నిబంధనల ఉల్లంఘన అక్రమ ప్రమోషన్లు వ్యవహారం ఉమ్మడి సూర్యాపేట జిల్లాలో సంచలనంగా మారింది. వైద్య ఆరోగ్య శాఖలో జిల్లా స్థాయి అధికారిపై ఫిర్యాదులు అందితే నిబంధనల ప్రకారం జిల్లా కలెక్టర్ లేదా రెవిన్యూ సీనియర్ అధికారితో క్షేత్రస్థాయిలో సమగ్రంగా విచారణ జరిపించి నివేదిక కోరేందుకు వెసులుబాటు ఉన్నదని సమాచారం. రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో అందిన ఫిర్యాదుల మేరకు వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ పర్యవేక్షణలో మరో విచారణ చేసేందుకు వెసులుబాటు ఉన్నప్పటికీ గత ప్రభుత్వ హయాంలో అందిన ఫిర్యాదులు మేరకు నామమాత్రంగా



OFFICE OF THE DISTRICT MEDICAL AND HEALTH OFFICER: SURYAPET
Rc. No. 4121/E1/2024 — Date:12.12.2024

From:
Dr.KotaChalam,MBBS
District Medical & Health Officer,
Suryapet.

To
The Director of public Health& Family Welfare,Telangana
Hyderabad.

Sir,

Sub:- DPH&FW - VC – Complaint made by Sri. Vavilla Ramesh Goud, PACS, Vice Chairman, Suryapet District against Dr. P. Venkata Ramana, Dy.CS Date Expired Manual PH Certificate 25 % (Orthopedically Handicapped) – Misuse to his Promotion & Allowances and for General Transfers – Request to enquire – Detailed Report called for -Submitted Enquiry report – Reg.

Ref:- Rc.No.5839/VC-E/2024, 6929, Dated: 14.10.2024 of DPH&FW, T.G. Hyderabad.

@@@

With reference to the above Subjectcited,I am herewith submiting the detailed enquiry report complaint made by Sri. Vavilla Ramesh Goud, PACS Vice Chairman, Suryapet District against Dr. P. Venkata Ramana, working as Dy.Cs, on the allegations of "Date expired Manual PH Certificate 25 % (Orthopedically Handicapped) KALAM CHALLINA ANGAYIKALYA CERTIFICATE THO PROMOTIONS Published in Aadab Hyderabad News Paper published dated: 11th June, 2024 and he is misuse his date expired Manual PH Certificate 25% (Orthopedically Handicapped) for Promotion, PH Allowance, Income Tax Rebate and General Transfers time.


Hence, I request for kind perusal and necessary action.

Encl: Enquiry report

District Medical and Health Officer,
Suryapet

To
Dr. P. Venkata Ramana, Dy.CS Programme Officer, O/o DM&HO, Khammam through DM&HO concerned.

// Attested \\
Dist. Medical & Health Officer
Suryapet. Dist.



కార్యకర్తలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. సూర్యాపేట జిల్లాకు చెందిన వావిళ్ళ రమేష్ గౌడ్ అనే సామాజిక కార్యకర్త ఫిర్యాదుతో గత కొన్ని సంవత్సరాల క్రితం వెలుగులోకి వచ్చినప్పటికీ నేటికీ జిల్లా రాష్ట్రస్థాయి అధికారులు ఆ మేరకు చర్యలు తీసుకోకపోవడం పట్ల పలు విమర్శలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో 2014లో అక్రమ పద్ధతిలో ప్రమోషన్ పొందినట్లు మన ప్రజావాణి తెలుగు దినపత్రిక ఆధారాలు సేకరించింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వ్యవహరించాల్సిన వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్రస్థాయి అధికారులు సదరు వైద్యాధికారి కి చర్యలు తీసుకున్నట్లు హక్కుల సంఘాల కార్యకర్తలు స్థానికులు జిల్లా ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్రమంగా రికార్డులను తారుమారు చేసి వైకల్యాన్ని దాచి పొందినటువంటి డిప్యూటీ సివిల్ సర్జన్ పదోన్నతి మాత్రం నిలుపుదల చేయలేదని పైగా శాఖపరమైన చర్యలు కూడా తీసుకోకపోవడం విశేషం. కాగా సదరు వైద్యాధికారి ఉమ్మడి నల్లగొండ జిల్లాల తోపాటు మహబూబాద్ జిల్లా ఖమ్మం జిల్లా లాంటి చోట్ల పనిచేసినట్లు తెలిసింది. డిప్యూటీ సివిల్ సర్జన్ పదోన్నతి పొందిన ఆపై ప్రమోషన్ల మీద ప్రమోషన్లు పొందుతున్నప్పటికీ ఎటువంటి ఆటంకం లేకుండా సదరు అధికారి విధులు నిర్వహించడం పట్ల ఆరోపణలు విమర్శలు వినిపిస్తున్నాయి. 73 నెలల జీతాన్ని తప్పు జరిగినందుకు రికవరీ చేసిన నాటి జిల్లా రాష్ట్ర స్థాయి అధికారులు ఐటీ రిటర్న్లు కూడా ఎగ్గొట్టినట్లు పలువురు గుసగుసలాడుతున్నారు.

**వాస్తవాలను ప్రశ్నిస్తే ప్రశ్నించే గొంతుకులపై కూడా చిందులు.. ఖమ్మం జిల్లాలో రైతుల ఫిర్యాదును బుట్ట దాఖలు చేసిన వ్యవహారం మరికొన్ని సమగ్ర వివరాలతో రేపటి కథనం...2**

## బీఆర్ఎస్ హయాంలో నీటి వాటాల్లో తెలంగాణకు నష్టం



**హైదరాబాద్, ఆగస్టు 12:** తెలంగాణ నీటి వాటా విషయంలో ఎక్కడా రాజీపడబోమని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. నీటి వాటాల్లో తెలంగాణకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నష్టం చేసిందని విమర్శించారు. బుధవారం గాంధీ భవన్‌లో ఆయన మాట్లాడుతూ.. జీఆర్ఎంబీ సమావేశానికి హాజరవుతామని తెలిపారు. నీటీ వాటాపై బలంగా కొట్లాడుతామని పేర్కొన్నారు. అసత్యాలతో ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారంటూ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై మండిపడ్డారు.కేసీఆర్ ఫాం హౌస్‌లో పండిన వరికి వచ్చిన ధర ఎంతో చెప్పాలంటూ కేటీఆర్‌ను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు. తాము కోటిన్నర రూపాయిలకు ఇచ్చిన భూమిని బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 90 లక్షలకే ఇచ్చిందని గుర్తు చేశారు. నిబంధనల జరిగాయని ఆయన వివరించారు. 5 ఎకరాల భూమిని రూ.7.5 కోట్లకు ఇచ్చామని చెప్పారు. కేటీఆర్ చెబుతున్న రూ. 200 కోట్లు ఎక్కడివో చెప్పాలని నిలదీశారు.

## వేంకటేశ్వర స్వామిని అవమానించిన వారిపై క్రిమినల్ కేసులు



**నెల్లూరు, ఆగస్టు 12:** కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వర స్వామిని వైసీపీ నేతలు. వీధి నాటకాల్లో రాజకీయాలకు వాడుకుంటున్నారని టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాశ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డికి బుద్ధుందా అంటూ ఫైర్ అయ్యారు. వేంకటేశ్వర స్వామిని అవమానించిన వారిపై క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. స్వామి వారి అలిపిరి పాదాల వద్దకి వచ్చి చంద్రశేఖర్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. 2019 నుంచి 2024 వరకు స్వామి వద్ద చేయకూడని తప్పులు చేశారని భానుప్రకాశ్ విమర్శించారు. రాష్ట్రాన్ని వికసిత ఆంధ్రప్రదేశ్‌గా చేయాలని కూటమి ప్రభుత్వం చూస్తోందన్నారు. డీఎస్సీలో ఎటువంటి అవకతవకలు జరగలేదని స్పష్టం చేశారు. డీఎస్సీ పేరు మీద దర్టీ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. డీఎస్సీ జరగకూడదంటూ దుర్మార్గపు ఆలోచనతో 32 కేసులు వేశారని వైసీపీ నేతలపై భానుప్రకాశ్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

బుధవారం, ఆగస్టు 12, 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# ప్రసవం కోసం వచ్చిన గర్భిణీ మృతి.. ఆస్పత్రి ఎదుట కుటుంబ సభ్యుల ఆందోళన

**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 12 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**

సంగారెడ్డి: ప్రసవం కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన గర్భిణీ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రి ఆవరణలో ఆందోళనకు దిగారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తమ కూతురు మృతి చెందిందని మృతురాలి తల్లిదండ్రులు ఆరోపించారు. వివరాల్లోకి వెళ్తే.. చౌటకూర్ మండలం బద్రిగూడెం గ్రామానికి చెందిన అనిత (33)కు భర్త శ్రీశైలం. తొమ్మిది నెలల గర్భిణీ అయిన అనితను ప్రసవం కోసం ఈ నెల 10న సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. చికిత్స పొందుతున్న క్రమంలో బుధవారం ఉదయం సుమారు 5 గంటల సమయంలో అనితకు అకస్మాత్తుగా ఫిట్స్ రావడంతో మృతి చెందినట్లు వైద్యులు కుటుంబ సభ్యులకు తెలిపినట్లు సమాచారం. అయితే వైద్యుల నిర్లక్ష్యం వల్లే అనిత మృతి చెందిందని ఆరోపిస్తూ కుటుంబ సభ్యులు ఆసుపత్రి ఆవరణలో ధర్నాకు దిగారు. తమకు న్యాయం చేయాలని, ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైద్యుల నిర్లక్ష్యమే కారణమా? అనే అంశంపై అధికారులు విచారణ చేపట్టి వాస్తవాలను వెల్లడించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.






# బత్తలాపురం రోడ్డులో వరిగడ్డి వాముకు అగ్నిప్రమాదం



**మన ప్రజావాణి చౌడేపల్లి, ఆగస్టు 12:**
మండలంలోని బత్తలపురం రోడ్డులో బుధవారం వరిగడ్డి వాముకు అగ్నిప్రమాదం సంభవించింది. పుంగనూరు అగ్నిమాపక కేంద్రానికి ఉదయం 10.10 గంటలకు సమాచారం అందడంతో ఇన్‌చార్జి కేంద్రాధికారి కె. సురేష్‌బాబు ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. యజమాని ఎస్. సయ్యద్ బాషాకు చెందిన వరిగడ్డి వాములో చెలరేగిన మంటలను అగ్నిమాపక సిబ్బంది సెల్ఫ్ ట్యాంక్ సహాయంతో పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.50 వేల మేర నష్టం వాటిల్లినట్లు యజమాని తెలిపారు. అయితే గుర్తుతెలియని వ్యక్తులు బీడీ లేదా సిగరెట్ తాగి పూర్తిగా ఆర్పకుండా పడేయడం వల్లే మంటలు చెలరేగి ఉండవచ్చని అగ్నిమాపక అధికారులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. ప్రమాద నివారణ చర్యల్లో అగ్నిమాపక సిబ్బంది ఇ. సుబ్రమణ్యం, ఎం. లోకేష్‌రెడ్డి, వి. కేశవ, కె. మోహన్‌బాబు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో తొలగించిన ప్రతి ఐదు ఓట్లలో మూడు వలస వెళ్లిన వారివే



**హైదరాబాద్ :**రాష్ట్రంలో ఓటర్ల ముమ్మర సవరణ ప్రక్రియకు సంబంధించిన ఎన్యూమరేషన్ పత్రాలు అందించేందుకు గడువు ముగిసింది. ఈ నెల 17న ముసాయిదా ఓటరు జాబితా విడుదల కానుండగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. దాదాపు 74 లక్షల ఓట్లు తొలగిపోయే అవకాశం ఉంది. ఇందులో కేవలం శాశ్వతంగా వలస వెళ్లిన వారి ఓట్లే అధికంగా ఉన్నాయి. మృతి చెందినవారు, ఆచూకీ లభించని వారితో పాటు నకిలీ ఓట్లు తొలగిపోనున్నా యి. 45.18 లక్షల మంది శాశ్వత వలస : ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్వే అనంతరం ఎన్నికల సంఘం దాదాపు 74 లక్షల ఓట్లు తొలగించే అవకాశాలున్నాయి. రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 3.38 కోట్లకు పైమాటే. ఐతే వాటిలో 2,64,87,000 ఎన్యూమరేషన్ పత్రాలకు డిజిటలైజేషన్ పూర్తైంది. ఇందులో శాశ్వతంగా వలస వెళ్లిన వారే అత్యధికంగా ఉన్నారు. మొత్తం ఓటర్లలో 45.18 లక్షల మంది పేర్లను కేవలం శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారన్న కారణంతోనే తొలగించనున్నారు. రాష్ట్రంలో దాదాపు ఎక్కువగా గ్రేటర్? పరిధిలోనే : సర్ డిజిటలైజేషన్ ప్రక్రియ ముగియగా రాష్ట్రంలో భారీగా ఓట్లు గల్లంతు కానున్నాయి. ఇందులో 73.39 లక్షల ఓట్లను కేవలం అన్‌కలెక్టబుల్ పేరుతో తీసివేయనున్నారు. శాశ్వత వలస వెళ్లిన వారే కాకుండా మృతి చెందిన వారు, ఆచూకీ దొరకని వారు, డూప్లికేట్ ఓట్లు ఉన్నాయి. శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే ఎక్కువగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర సహా ఉత్తరాదికి చెందిన ప్రజలు ఎక్కువగా హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. వారంతా వ్యాపారం, ఉద్యోగాల నిమిత్తం వచ్చి ఇక్కడే స్థిరపడినా వారి సొంత ప్రాంతాలతో సంబంధాలు కొనసాగిస్తున్నారు. సొంత రాష్ట్రాల్లోనే ఎన్యూమరేషన్ : గ్రేటర్ హైదరాబాద్? పరిధిలో 1.14 కోట్ల మంది ఓటర్లు ఉండగా ఇందులో 43.09 లక్షల మంది ఎన్యూమరేషన్ పత్రాలకు డిజిటలైజేషన్ జరగలేదు. వారిలో సుమారు 30 లక్షల మంది ఓటర్లను శాశ్వతంగా వలస వెళ్లిన వారి జాబితాలో చూపినట్లు తెలుస్తోంది. వివిధ కారణాలతో వచ్చి అక్కడే స్థిర నివాసం ఏర్పరచుకున్న వారు తమ సొంత రాష్ట్రాల్లో ఎన్యూమరేషన్ పత్రాలు అందించారు. ఇలాంటి వారిని శాశ్వతంగా వలస వెళ్లిన వారి జాబితాలో ఉంచారు. వలస జిల్లాలో 8 లక్షల మంది : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 8 లక్షల మందికిపైగా వలస వెళ్లి ఇతర ప్రాంతాల్లో ఉపాధి పొందుతున్నారు. మహారాష్ట్రలోని ముంబయి, పుణెతో పాటు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారు. అందులో చాలా మంది అక్కడే స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్నారు. ఇళ్లకు తాళాలు వేసి వెళ్లిన వారిని శాశ్వత వలసల జాబితాలో చేర్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఎన్యూమరేషన్ ప్రక్రియ ముగియగా ఎవరికైనా సందేహాలు ఉంటే నెల రోజుల్లో సంబంధిత బీఎల్?వోలకు సమాచారం ఇవ్వాలని అధికారులు సూచించారు. సర్ ప్రక్రియలో భాగంగా ఎన్యూమరేషన్ పత్రాలు సమర్పించేందుకు ఇప్పటికే గడువు ముగిసింది. ఈనెల 17న ముసాయిదా ఓటర్ జాబితాను ఎన్నికల సంఘం ప్రకటించనుంది. ఎన్ని ఓట్లు తొలగనున్నాయి? ఓటరు జాబితాలో ఎవరెవరు ఉన్నారనేది విషయం తెలియనుంది. "ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు తెలిపేందుకు ఇప్పటి నుంచి ఒక నెల వరకు సమయముంది. ఇలా దరఖాస్తులు సమర్పించిన వారికి సమాచారం అందించి అర్హత మేరకు వారిని జాబితాలో చేర్చడమో, తీసివేయడమో జరుగుతుంది. ఎవరైనా ప్రస్తుత ఓటరు జాబితాలోనే పేరు తొలగిపోయిన వారు ఉన్నట్లయితే ఫామ్?-6తో డిక్లరేషన్? ఫామ్?ను జత చేసి ఇవ్వాలి. డిక్లరేషన్? ఫామ్? అంటే నాకు ఇక్కడ తప్ప మరెక్కడా ఓటు లేదని నిరూపిస్తూ 11 డాక్యుమెంట్లలో ఏదైనా ఒకదాన్ని ఆధారంగా చూపించాలి. దీంతో వారిని ఫైనల్? డ్రాఫ్ట్ లిస్ట్?లో చేర్చడం జరుగుతుంది"

# జలకళతో ఉప్పల్ నల్లచెరువు - మురికి కూపం నుంచి స్వచ్ఛమైన జలాల వరకు!



**హైదరాబాద్ :**చెరువులు భాగ్యనగరానికి మణిహారాలు. అలాంటి తటాకాలు ప్రస్తుతం మురికి కాసారాలుగా మారాయి. ఆక్రమణలకు గురై కనుమరుగయ్యే దుస్థితి చేరాయి. చెరువుల పునరుద్ధరణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిన ప్రభుత్వం, వాటిని అభివృద్ధి చేస్తోంది. ఆ జాబితాలో ఉప్పల్ నల్లచెరువు కూడా ఉంది. ఒకప్పుడు గుర్రపుడెక్క మురుగునీటితో కంపు కొట్టిన ఈ చెరువు, ఇప్పుడు జలకళతో కళకళలాడుతోంది. ఇటీవల కురిసిన వర్షాలకు సగానికిపైగా నిండి, చుట్టుపక్కల వారికి ఆహ్లాదాన్ని పంచుతోంది. జలసిరులతో అందరినీ ఆకట్టుకుంటున్న నల్లచెరువుపై ప్రత్యేక కథనం. స్వచ్ఛమైన జలాలతో ఆహ్లాదంగా : ఉప్పల్ నల్లచెరువు ప్రస్తుతం జలసిరులతో కళకళలాడుతోంది. ఓ వైపు అభివృద్ధి పనులు కొనసాగుతున్నప్పటికీ ఇటీవల కురిసిన వర్షాలకు చెరువులోకి నీరు చేరి ఆహ్లాదకరంగా మారింది. అయితే ఇదే చెరువు ఏడాది కింద మురికి నీటికి, గుర్రపు డెక్కకు కేరాఫ్ అడ్రస్‌గా ఉండేది. మురుగు నీటి కంపుతో చెరువు పరిసర ప్రాంతాల వారు తీవ్ర ఇబ్బందులు పడేవారు. విపరీతమైన స్థాయిలో ఈగలు, దోమల కారణంగా స్థానికులు అనారోగ్య సమస్యలను ఎదుర్కొన్నారు. వరంగల్ జాతీయ రహదారికి పక్కనే ఉండటంతో అటుగా వెళ్లే ప్రయాణికులు, వాహనదారులు ముక్కు మూసుకుంటే కానీ చెరువు దాటలేని పరిస్థితి ఉండేది. అలాంటి చెరువు ఇప్పుడు నూతన కళను సంతరించుకుంది. స్వచ్ఛమైన జలాలతో అందరినీ ఆకట్టుకుంటోంది. ఆనందం వ్యక్తం చేస్తున్న స్థానికులు : ఒకప్పుడు నల్ల చెరువులో గుర్రపు డెక్క, మురుగు నీటితో దుర్వాసన వచ్చేది. ఫలితంగా చెరువు పరిసర ప్రాంతాల ప్రజలు రోగాల బారిన పడేవారు. దీనికి తోడు ఆక్రమణల వల్ల చెరువు విస్తీర్ణం తగ్గుతూ వచ్చింది. ఈ సమస్యలను పరిగణనలోకి తీసుకున్న హైడ్రా, చెరువు పునరుద్ధరించేందుకు పూనుకుంది. 10 ఎకరాలకు పైగా ఆక్రమణలు తొలగించి, రూ.20 కోట్ల వ్యయంతో చెరువు సుందరీకరణ పనులు చేపట్టింది. నీటి నిల్వను పెంచి ఓ మినీ ట్యాంక్ బండ్‌లా మార్చాలనే సంకల్పంతో హైడ్రా ముందుకు వెళ్తోంది. పనులు పూర్తికాక ముందే నల్లచెరువు జలసిరులను పంచుతూ ఆహ్లాదంగా మారడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు."ఈ ఉప్పల్? చెరువులో్ం వచ్చి చేరేలా రెండు ఇన్?లెట్?లను హైడ్రా అభివృద్ధి చేసింది. అలాగే చెరువు పూర్తిగా నిండిన తర్వాత ఆ వరద మూసీకి చేరేలా ఔట్‌లెట్లను కూడా నిర్మిస్తుంది. మళ్లీ నల్ల చెరువులోకి చెత్తా చెదారం, మురుగు చేరకుండా ప్రత్యేక చర్యలను చేపట్టాలని స్థానికులు కోరుకుంటున్నారు. సుందరీకరణలో భాగంగా నల్ల చెరువు చుట్టూ మెయిన్ బండ్, వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ జిమ్, పిల్లల కోసం ఆటస్థలం వంటి సదుపాయాలను హైడ్రా ఏర్పాటు చేయనుంది. చెరువు మధ్యలో ఓ భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి దీన్ని ఓ మినీ ట్యాంక్‌లా మార్చే ప్రయత్నం చేస్తోంది.

# ప్రైమ్ లొకేషన్‌లో ఇందిరమ్మ ఇళ్ల టవర్స్ నిర్మాణం - హౌసింగ్‌బోర్డు చరిత్రలో ఇదే తొలిసారి!

**హైదరాబాద్ :**హైదరాబాద్ నగరంలో పేదల సొంతింటి కల నెరవేరే దిశగా మరో కీలక అడుగు త్వరలోనే పడనుంది. నగరంలో అత్యంత ఖరీదైన ప్రాంతంలోని భూమిలో ఇందిరమ్మ టవర్స్ నిర్మించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు ముమ్మరం చేస్తోంది. త్వరలోనే భూమి పూజ నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీనిలో భాగంగా కేపీహెచ్‌బీలోని మలేషియన్ టౌన్‌షిప్ ఎదురుగా ఉన్న హౌసింగ్ బోర్డుకు చెందిన స్థలంలో బహిరంగ సభకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగానే సీఎం రేవంత్‌రెడ్డి టవర్లకు సంబంధించిన శిలాఫలకం ఆవిష్కరించనున్నట్లు తెలిసింది. ప్రైమ్ లొకేషన్‌లో నిర్మాణం : హైదరాబాద్?లోని కేపీహెచ్‌బీ 7, 9 ఫేజ్‌లు, గోకుల్ ఫ్లాట్స్ మధ్యలో ఉన్న అత్యంత ప్రైమ్ లొకేషన్‌లో ఈ ఇందిరమ్మ ఇళ్ల టవర్స్ నిర్మిస్తున్నారు. ఒక్కో టవర్‌కు రూ.10.80 కోట్ల చొప్పున వెచ్చించనున్నారు. ఈ నేపథ్యంలోనే నాలుగింటికి రూ.43 కోట్లు ఖర్చు చేయనున్నారు. సంవత్సరంలోగా దీనికి సంబంధించిన పనులు పూర్తి చేయాలని నిశ్చయంతో ఉన్నారు. మంగళవారం అధికారులు విడుదల చేసిన లేఅవుట్ ప్రకారం ఫేజ్ 1, 2 ఇందిరమ్మ ఇళ్లను ఒకే ప్రాంతంలో నిర్మించనున్నారు. రెండు టవర్లకు కలిపి 5.87 ఎకరాల భూమిని కేటాయించారు. ఫేజ్-1 కింద 480, ఫేజ్-2 కింద 600 ఇళ్లు నిర్మించనున్నారు. 47 ఏళ్ల చరిత్రలో తొలి టవర్స్ : 1980లో కేపీహెచ్?బీ హౌసింగ్? బోర్డు కోసం దసరా సమయంలో పేజ్? 1, 2 ప్రాంతంలో ఇళ్లకు శంకుస్థాపన చేశారు. 47 ఏళ్ల కాలంలో ఎల్‌ఐజీ, ఎంఐజీ, హెచ్‌ఐజీ, ఈడబ్ల్యుఎస్ నివాసాలు వేలల్లోనే నిర్మించింది. తొలి గేటెడ్ కమ్యూనిటీగా మలేషియన్ టౌన్‌షిప్ నిర్మాణమైంది. తాజాగా ప్రభుత్వం నిర్మించనున్న ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి టవర్స్ మాదిరి నిర్మించడం హౌసింగ్‌బోర్డు చరిత్రలోనే ఇదే మొదటిసారి. ఏడాదిలో నిర్మించకుంటే ఫీజు రూ. 10 వేలు వాపస్? : హైదరాబాద్? పరిధిలోని 16 నియోజకవర్గాల్లో నిర్మిస్తున్న మొత్తం 7,340 ఇళ్లకు దరఖాస్తు గడువు ఆఖరు తేదీ ఈ నెల 15 వరకు పొడిగించి విషయం తెలిసిందే. లబ్ధిదారుల ఎంపిక కోసం ఆగస్టు 20న లాటరీ తీయాలని ప్రాథమికంగా నిర్ణయించనున్నారు. ఏడాదిలోపు ఇళ్లను నిర్మించి ఇస్తామని, ఒకవేళ ఇళ్లను కేటాయించని పక్షంలో దరఖాస్తుదారులు చెల్లించిన ధరావతు ఫీజు రూ.10 వేలను తిరిగి చెల్లిస్తామని ప్రభుత్వ యంత్రాంగం పేర్కొంది. దీనిపై ఎలాంటి సందేహాలు ఉన్నా



040-24603572 ఫోన్ నెంబరును సంప్రదించాలని ఒక సెలవుల నేపథ్యంలో గడువు పెంపు : ఇటీవల ఇళ్ల దరఖాస్తునకు గడువును ఈ నెల 15 వరకు పెంచారు. వరుసగా రెండో శనివారం, బోనాల సెలవులు రావడంతో గడువు పెంచాలని వివిధ వర్గాల నుంచి వచ్చిన వినతులను పరిగణనలోనికి తీసుకుని దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్? పేర్కొన్నారు. దరఖాస్తుల పరిశీలన, లాటరీ ప్రక్రియ మాత్రం ఆలస్యం కాకుండా చూడాలని హౌసింగ్ బోర్డుకు మంత్రి సూచించారు. ఈ నెలాఖరు నాటికి కేటాయింపు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రూ.60 లక్షలు చేసే ఫ్లాట్? కేవలం రూ.6 లక్షలకే : ఇళ్ల కోసం జులై 21 నుంచి ఆగస్టు 15 వరకు మీ సేవ ద్వారా దరఖాస్తులను గృహ నిర్మాణ శాఖ స్వీకరిస్తోంది. బహిరంగ మార్కెట్?లో రూ.30-58 లక్షల వరకు ధర పలికే ఫ్లాట్లను ప్రజల సంక్షేమం కోసం కేవలం రూ.6 లక్షలకే ఇస్తున్నట్లు అధికార వర్గం స్పష్టం చేసింది. ఇళ్ల లబ్ధిదారులకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు తెలిపింది. దరఖాస్తు సమయంలో ఎటువంటివివిధ వర్గాల నుంచి వచ్చిన వినతులను పరిగణనలోనికి తీసుకుని దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్? పేర్కొన్నారు. దరఖాస్తుల పరిశీలన, లాటరీ ప్రక్రియ మాత్రం ఆలస్యం కాకుండా చూడాలని హౌసింగ్ బోర్డుకు మంత్రి సూచించారు. ఈ నెలాఖరు నాటికి కేటాయింపు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రూ.60 లక్షలు చేసే ఫ్లాట్? కేవలం రూ.6 లక్షలకే : ఇళ్ల కోసం జులై 21 నుంచి ఆగస్టు 15 వరకు మీ సేవ ద్వారా దరఖాస్తులను గృహ నిర్మాణ శాఖ స్వీకరిస్తోంది. బహిరంగ మార్కెట్?లో రూ.30-58 లక్షల వరకు ధర పలికే ఫ్లాట్లను ప్రజల సంక్షేమం కోసం కేవలం రూ.6 లక్షలకే ఇస్తున్నట్లు అధికార వర్గం స్పష్టం చేసింది. ఇళ్ల లబ్ధిదారులకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు తెలిపింది. కుల, ఆదాయపత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని వెల్లడించింది.

# వికారాబాద్‌లో రూ.27 లక్షల విలువైన గంజాయి పట్టివేత..



**వికారాబాద్:** తాండూరులో రైలులో గంజాయి తరలిస్తున్న ముగ్గురు నిందితులను అధికారులు అరెస్ట్ చేశారు. వారి నుంచి 52.88 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.27 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. పక్కా సమాచారంతో దాడులుఒడిశా నుంచి మహారాష్ట్రకు గంజాయిని అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంతో ఎక్సైజ్ అధికారులు తాండూరులో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో రైలులో గంజాయిని తీసుకొచ్చిన ముగ్గురు వ్యక్తులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. నిందితులు ఒడిశా నుంచి గంజాయిని తీసుకొచ్చి తాండూరులో రైలు దిగి, అక్కడి నుంచి మహారాష్ట్రకు తరలించేందుకు ఎదురుచూస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ఒప్పందంగంజాయిని తరలించేందుకు నిందితులు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ఒప్పందం చేసుకున్నట్లు ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు. బ్రీఫ్‌కేసుల్లో గంజాయి ప్యాకెట్లను పెట్టుకుని తరలిస్తున్న సమయంలో అధికారులు వారిని పట్టుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో ఒడిశాకు చెందిన మధు ప్రధాన్ (34), సింబా సాహక్ (22), నీల్ మండల్ (22)లను అధికారులు అరెస్ట్ చేశారు. గంజాయి అక్రమ రవాణా వెనుక మరెవరైనా ఉన్నారా? అనే కోణాల్లో ఎక్సైజ్ అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com